తెలుసు మరియు ఉపన్యాసం కూడా మంచిగా చెప్పగలరు. కానీ నివృత్తి అంటే నష్టోమోహులుగా అవ్వాలి. అర్థమైందా? పాయింట్స్ (వాక్యాలు) అయితే మీ అందరి దగ్గర బాప్‌దాదా కంటే ఎక్కువ ఉన్నాయి. అందువలన పాయింట్స్ ఏమి చెప్పారు? పాయింట్స్ అయితే ఉన్నాయి. కానీ ఇప్పుడు పాయింట్‌గా (బిందువు) అవ్వండి.

సదా శ్రేష్టకర్మల ప్రాప్తి యొక్క విధానం తెలుసుకునే వారికి, సదా చాలాకాలం తీవ్రపురుషార్ధం, శ్రేష్ట పురుషార్ధం యొక్క శ్రేష్ట సంస్కారం కలిగిన వారికి, సదా స్వర్ణిమ యుగం యొక్క ఆది రత్నాలకు, సంగమయుగం యొక్క ఆదిరత్నాలకు, ఈ విధమైన ఆది దేవ సమాన పిల్లలకు, ఆది తండ్రి, అనాది తండ్రి యొక్క సదా ఆదిగా అయ్యే శ్రేష్ట వరదానులకు ప్రియస్మృతులు మరియు వెనువెంట సేవాధారి తండ్రి యొక్క నమస్తే.

## బాప్‌దాదా యొక్క ఆశ - సంపూర్ణంగా మరియు సంపన్నంగా అవ్వండి .... 22-1-86

వరదాత, దివ్యబుద్ధి దాత బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

ఈరోజు విశేషంగా దూరదేశవాసీ, దూరదేశనివాసీ పిల్లలని కలుసుకోవడానికి వచ్చారు. ఇంత దూరం నుండి ఎంత సంలగ్నతతో వస్తున్నారు. బాప్‌దాదాకి పిల్లల యొక్క సంలగ్నత తెలుసు. ఒకవైపు మనస్సు యొక్క కలయిక యొక్క సంలగ్నత, రెండవవైపు బాబాని కలుసు కోవడానికి ధైర్యం కూడా చాలా ఉంది. అందువలన ధైర్యానికి ఫలం విశేషరూపంలో ఇవ్వడానికి ఇచ్చారు. విశేషంగా కలుసుకోవటానికి వచ్చారు. డబల్ విదేశీ పిల్లలందరి స్నేహ సంకల్పం, కలయిక యొక్క మనోఉల్లాసం ప్రతి సమయం బాప్‌దాదా చూస్తున్నారు మరియు వింటూ ఉంటారు. దూరంగా ఉన్నా కానీ స్నేహం కారణంగా సమీపంగా ఉన్నారు. బాప్‌దాదా ప్రతి సమయం చూస్తున్నారు - మొత్తం రాత్రంతా జాగరణ చేసి పిల్లలు దృష్టి మరియు వైబ్రేషన్స్ ద్వారా స్నేహం మరియు శక్తిని పొందుతున్నారని. ఈరోజు విశేషంగా మురళి చెప్పడానికి రాలేదు. మురళీలు చాలా విన్నారు. ఇప్పుడు బాప్‌దాదా ఈ సంవత్సరం విశేష ప్రత్యక్ష స్వరూపం, బాప్‌దాదా స్నేహం యొక్క ప్రమాణస్వరూపం, సంపూర్ణం మరియు సంపన్నంగా అయ్యే సమీపత యొక్క స్వరూపం, శ్రేష్ట సంకల్పం, శ్రేష్ట మాట, శ్రేష్టకర్మ, శ్రేష్ట సంబంధం మరియు సంప్రదింపులు ఇలాంటి శ్రేష్ట స్వరూపాన్ని చూడాలనుకుంటున్నారు. ఏదైతే విన్నారో, ఆ వినటం మరియు స్వరూపంగా అవ్వటం యొక్క సమానత చూడాలనుకుంటున్నారు. ప్రత్యక్ష పరివర్తన యొక్క శ్రేష్ట సమారోహం చూడాలనుకుంటున్నారు. ఈ సంవత్సరంలో సిల్వర్ మరియు గోల్డెన్ జూబ్లీ జరుపుకున్నారు మరియు జరుపుకుంటారు. కానీ బాప్‌దాదా సత్యమైన మచ్చలేని అమూల్య వజ్రాల హారాన్ని తయారుచేయాలనుకుంటున్నారు. ఈవిధంగా ఒక్కొక్క వజ్రం అమూల్యంగా మెరుస్తుంటే ఆ ప్రకాశం యొక్క కాంతి హద్దు వరకు కాదు, బేహద్ వరకు వెళ్ళాలి. బాప్‌దాదా పిల్లల యొక్క హద్దు యొక్క సంకల్పం, హద్దు యొక్క మాట, హద్దు యొక్క సేవలు, హద్దు యొక్క సంబంధాలు చాలా సమయం నుండి చూసారు కానీ ఇప్పుడు బేహద్ తండ్రి - బేహద్ సేవ యొక్క అవసరం

Created by Universal Document Converter

ఉంది. దాని ముందు ఈ దీపాల వెలుగు ఏమనిపిస్తుంది? ఇప్పుడు లైట్‌హౌస్ (ప్రకాశాన్ని ఇచ్చేవారిగా), మైట్‌హౌస్ (శక్తిని ఇచ్చేవారిగా) అవ్వాలి. బేహద్‌వైపు దృష్టి పెట్టుకోండి. బేహద్ దృష్టి తయారైతే సృష్టి పరివర్తన అవుతుంది. సృష్టి పరివర్తన అనే ఇంత పెద్ద కార్యం కొద్ది సమయంలో సంపన్నం చేయాలి. కనుక వేగము మరియు విధి కూడా బేహద్‌గా వేగంగా ఉండాలి.

మీ వృత్తి ద్వారా దేశవిదేశాల వాయుమండలంలో ఒకే మాట రావాలి - బేహద్ యజమాని విశ్వయజమాని, బేహద్ రాజ్యాధికారి, బేహద్ సత్యమైన సేవాధారి మా దేవాత్మలు వచ్చేశారని. ఇప్పుడు ఈ బేహద్ మాట దేశవిదేశాలలో వ్యాపించాలి. అప్పుడు సంపూర్ణత మరియు సమాప్తి సమీపంగా అనుభవం అవుతాయి. మంచిది.

శ్రేష్టభావన, శ్రేష్టకామన పూర్తి చేసే నలువైపుల పిల్లలకు, ఫరిస్తా నుండి దేవత అయ్యే ఆత్మలకు, సదా ఉన్నతస్థితిలో స్థితులయ్యే లైట్‌హౌస్, మైట్‌హౌస్ విశేష ఆత్మలకు, బాప్‌దాదా యొక్క సూక్ష్మ సైగలను అర్థం చేసుకునే విశాలబుద్ధి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## గోల్డెన్ జూబ్లీ యొక్క గోల్డెన్ (స్వర్ణిమ) సంకల్పం ......16-2-86

భాగ్యవిధాత బాబా తన యొక్క భాగ్యవంతులైన పిల్లలతో మాట్లాడుతున్నారు:-

ఈరోజు భాగ్యవిధాత బాబా తన యొక్క నలువైపుల ఉన్న కోటానుకోట్ల భాగ్యవంతులైన పిల్లలని చూస్తున్నారు. ప్రతి ఒక్క బిడ్డ యొక్క మస్తకంలో మెరుస్తున్న భాగ్యసితార చూసి సంతోషిస్తున్నారు. తన పిల్లలందరు భాగ్యవంతులుగా ఉండే తండ్రి కల్పమంతటిలో ఎవరూ ఉండరు. నెంబర్‌వారీ భాగ్యవంతులు అయినప్పటికీ కూడా ఈనాటి ప్రపంచం ముందు శ్రేష్ట భాగ్యం యొక్క చివరి నెంబర్ భాగ్యవాన్ బిడ్డ కూడా చాలా శ్రేష్టమైనవారు. అందువలన బేహద్ బాప్‌దాదాకి కూడా తన పిల్లలందరి భాగ్యం గురించి గర్వంగా ఉంది. బాప్‌దాదా కూడా సదా ఓహో! నా యొక్క భాగ్యవంతులైన పిల్లలూ ఓహో! అనే సంలగ్నతలో నిమగ్నం అయ్యి ఉండే పిల్లలూ అంటూ ఇదే పాట పాడుతూ ఉంటారు. బాప్‌దాదా ఈరోజు విశేషంగా పిల్లలందరి స్నేహం మరియు ధైర్యం అనే రెండు విశేషతలకి శుభాకాంక్షలు ఇవ్వడానికి వచ్చారు.

ప్రతి ఒక్కరు శక్తిననుసరించి స్నేహానికి ఫలితం సేవలో చూపిస్తున్నారు. ఒకే సంలగ్నతతో ఒకే బాబాని ప్రత్యక్షం చేసే ధైర్యం ప్రత్యక్ష రూపంలో చూపించారు. తమ తమ కార్యాలు ఉత్సాహ ఉల్లాసాలతో సంపన్నం చేసారు. ఈ కార్యం యొక్క సంతోషం యొక్క శుభాకాంక్షలు బాప్‌దాదా ఇస్తున్నారు. దేశవిదేశాల నుండి సమ్ముఖంలోకి వచ్చిన వారికి లేదా దూరంగా ఉన్నా కూడా తమ మనస్సు యొక్క శ్రేష్ట సంకల్పం ద్వారా, సేవ ద్వారా సహయోగి అయిన పిల్లలందరికీ బాప్‌దాదా 'సదా సఫలత భవ! సదా ప్రతి కార్యంలో సంపన్న భవ! సదా ప్రత్యక్ష ప్రమాణ భవ!' అనే వరదానాలు ఇస్తున్నారు. అందరూ స్వపరివర్తన యొక్క సేవలో ఇంకా ముందుకి వెళ్ళాలనే శుభ ఉత్సాహ ఉల్లాసాలతో చేసిన ప్రతిజ్ఞలు బాప్‌దాదా విన్నారు. వినిపించాను కదా - బాప్‌దాదా దగ్గర మీ సాకార ప్రపంచ టి.వి. కంటే అతీతమైన శక్తిశాలి టి.వి. ఉంది. మీరు కేవలం శరీర


Created by Universal Document Converter